


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2   సంచిక -85   శనివారం 7 జూన్ 2025   ఎడిటర్ : బిర్రు కరుణాకర్   పేజీలు -6   వెల - 5/-   01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన మోదీ

# ఐక్యతకు, సంకల్పానికి ప్రతీక..!

- చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- ఆపరేషన్ సింధూర్ అనంతరం జమ్మూకశ్మీర్ మోదీ తొలి పర్యటన
- అంజి వంతెన, రెండు వందేభారత్ రైళ్లను కూడా ప్రారంభించనున్న ప్రధాని

2లో.





## సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్

# మీనాక్షి కీలక భేటీ..

- గంటపాటు చర్చలు!
- హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశం
- ప్రస్తుత రాజకీయాలు, కేబినెట్ విస్తరణపై ప్రధానంగా చర్చ?
- పీసీసీ కమిటీల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావన

2లో.



# తగ్గనున్న రుణభారం

- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు
- ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్
- నూతన రెపో రేటు 5.5 శాతంగా నిర్ణయం
- ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన కమిటీ భేటీ
- భారత్ వృద్ధి కొనసాగుతుందని ధీమా
- ద్రవ్య విధాన కమిటీలో ఏకగ్రీవంగా ఆమోదం

2లో.

## నాలా ఆక్రమణలు

# క్లియర్ చేస్తాం..!

### హైడ్రా చీఫ్ రంగనాథ్

- సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్లో కూల్చివేతలు షురూ
- షాపులు తొలగించడంతో ఫ్యాట్నీసెంటర్ రోడ్డు విశాలం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, లీడర్లు

హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):** వర్షాకాలం ప్రారంభంతో హైడ్రా అధికారులు హైదరాబాద్ సిటీలో నాలాల సమస్యపై ప్రత్యేక దృష్టిసారించారు. నాలాలపై ఆక్రమణలను అరికట్టేందుకు.. ఇప్పటికే ఉన్నవాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మిగతాది 2లో...





## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు

# నోటీసులు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం
- కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ పిటిషన్‌పై విచారణ
- కేటీఆర్‌కు అనుకూలంగా గతంలో హైకోర్టు తీర్పు...
- సుప్రీంలో సవాలు చేసిన సుగుణ
- నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశం

2లో.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

## బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన

- అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు



హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):** బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు.కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే ిగతాది 2లో...

## ఆ నిర్ణయం క్యాబినేట్

# సబ్ కమిటిదే..

- కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల
- సమాచారమంతా కేసీఆర్, హరీశ్‌రావు వద్దేనని వెల్లడి
- ఆర్థిక శాఖ పాత్ర చాలా తక్కువని స్పష్టం చేసిన ఈటల
- ప్రాజెక్టు వ్యయం రూ.63 వేల కోట్ల నుంచి రూ.82 వేల కోట్లకు పెరిగిందని వెల్లడి
- కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు
- ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



2లో.

## నెలకు రెండుసార్లు

# కేబినెట్ సమావేశాలు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ
- విధాన నిర్ణయాల్లో జాప్యం నివారించేందుకే ఈ చర్యలు



హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రతి నెల మొదటి మరియు మూడవ శనివారాల్లో కేబినెట్ సమావేశం జరగనుంది. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగుతుంటాయి. అయితే, ఈ సమావేశాలు మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# నాలా ఆక్రమణలు క్లియర్ చేస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు నగరంలోని నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లో నాలాలపై నిర్మించిన వాణిజ్య సముదాయలను కూల్చివేతలను శుక్రవారం ఉదయం ప్రారంభించారు.కాగా, 70 అడుగుల విస్తీర్ణంలో ఉండాల్సిన నాల కబ్జాలతో 15 నుంచి 18 అడుగులకు పరిమితమైన చోట హైడ్రా చర్యలు చేపట్టింది. నాల ఆక్రమణకు గురి అవ్వడంతో పాయిగ కాలనీ, ప్యాట్నీ కాంపౌండ్, ప్యాట్నీ కాలనీ, విమాన నగర్, బెల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ నీట మునుగుతున్నట్టు అంతకు ముందు హైడ్రాకు స్థానికులు ఫిర్యాదులు చేశారు%ా% ఫిర్యాదులను గురువారం కంటోన్మెంట్ సిఈవో మధుకర్ నాయక్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులతో కలసి పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాలా ఆక్రమణలతో వేలాది నివాసాలు నీట మునిగిన పాత చిత్రాలను సెల్ఫోన్లలో రంగనాథ్ కు స్థానికులు చూపించారు.. 70 అడుగులకు పైగా ఉన్న నాలా 55 నుంచి నుంచి 60 అడుగుల మేర ఆక్రమణలు గురి అయినట్టు



నిర్ధారించారు అధికారులు. ఆక్రమణలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.. అలాగే భవిష్యత్ లో ఆక్రమణలకు గురి కాకుండా వెంటనే హద్దులు నిర్ణయించి నాలకు ఇరువైపులా ప్రహరీలు నిర్మించాలని కంటోన్మెంట్ అధికారులు నిర్ణయించారు. ఇక నేటి ఉదయం నాల ఆక్రమణల కూల్చివేతలు ప్రారంభించింది.. దీంతో అయిదు కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. దశాబ్దాల నరకానికి మోక్షం లభించింది అంటూ సంతోషం వ్యక్తం చేసి హైడ్రా చీఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు స్థానికులు.రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన దృఢంగా చెప్పారు.

# ఆ నిర్ణయం క్యాబినేట్ సబ్ కమిటిదే..

**: కమిషన్ ఎదుట ఈటల రాజేందర్**

హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారించింది. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు వద్దే ఉండేదని, ఆర్థిక శాఖకు ఇందులో పెద్దగా పాత్ర లేదని స్పష్టం చేశారు.
"కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్ర ఏమీ లేదు" అని ఈటల రాజేందర్ తేల్చిచెప్పారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కోసం కేసీఆర్ కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని, దానికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఛైర్మన్‌గా వ్యవహరించారని గుర్తుచేశారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకునే మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారని, అయితే ఆనకట్టల నిర్మాణం అనేది పూర్తిగా సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశమని, దానిపై రాజకీయ నాయకులకు అవగాహన ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రాజెక్టు వ్యయం గురించి ప్రస్తావిస్తూ, "మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.63 వేల కోట్లతో ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది" అని ఈటల వివరించారు. కమిషన్ తనను ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగిందని, కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని ప్రశ్నించిందని తెలిపారు. దీనికి ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదని, ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయమని తాను కమిషన్‌కు స్పష్టం చేసినట్లు చెప్పారు."నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు" అని ఈటల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అన్ని రిపోర్టులు బయటపెట్టాలని, ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు పలికారు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా" అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని

శ్రీనగర్ **జూన్6(జర్నలిస్ట్ వార్త):**
కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు అనుసంధానం ఇన్నాళ్లకు వాస్తవ రూపం దాల్చిందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా ప్రపంచంలో ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇన్నాళ్లకు కాశ్మీర్ ప్రజల కల నెరవేరిందని.. ఇది ఐక్యత, సంకల్పానికి చిహ్నంగా ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టు పూర్తి కావడం పట్ల ప్రశంసలు కురిపించారు, ఇది భారతదేశ మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఒక మైలురాయిగా కొనియాడారు. నేటి కార్యక్రమం భారతదేశ ఐక్యత మరియు సంకల్ప శక్తికి ఒక గొప్ప వేడుక అని మోదీ ప్రకటించారు. మాతా వైష్ణో దేవి ఆశీస్సులతో కాశ్మీర్ ఇప్పుడు భారతదేశపు విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించామని తెలిపారు.
ఇక ఇదే పర్యటనలో . శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుందన్నారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుందని పేర్కొన్నారు. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంత్రి యాత్రికులు ఇక సులభంగా దర్శించుకోవచ్చన్నారు మోదీ.
మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ అద్భుతమైన నిర్మాణంతో కశ్మీర్ లోయ దేశంలోని మిగిలిన ప్రాంతాలతో రైలు మార్గం ద్వారా అనుసంధానమైంది. ఇది ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భాగం.ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఏప్రిల్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సరిహద్దు దాటి చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' తర్వాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.చీనాబ్ నదిపై నిర్మించిన ఈ వంతెన ఇంజనీరింగ్ అద్భుతంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ ఆధారిత (కేబుల్-స్టేయిడ్) రైల్వే వంతెన అయిన అంజి వంతెనను కూడా ప్రారంభించనున్నారు. ఇది కూడా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది.
అంతేకాకుండా, శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, శ్రీనగర్ మధ్య రెండు కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైళ్ల రాకతో, మొత్తం 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్ట్ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఈ పరిణామాలు జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. కాశ్మీర్ లోయకు అన్ని కాలాల్లోనూ నిరంతర రవాణా సౌకర్యం కల్పించాలనే దశాబ్దాల కల ఈ ప్రాజెక్టులతో సాకారమవుతోంది.

# కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం**

హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయనపై నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదైంది. అయితే, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది.హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం, ఈ పిటిషన్‌పై ప్రతివాదిగా ఉన్న కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేటీఆర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

# సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటకు పైగా చర్చలు జరిగాయి.ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ విస్తరణ అవకాశాలు, అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన వివిధ కమిటీల నియామకం వంటి కీలక అంశాలపై వీరిద్దరూ సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ గత పది రోజులుగా పార్టీ నేతలతో విస్తృతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# సీఎం రాజకీయ కార్యదర్శిపై వేటు, ఇంటెలిజెన్స్ చీఫ్ బదిలీ

**తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం..**

చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ దుర్ఘటనకు బాధ్యులని భావిస్తున్న పలువురు కీలక అధికారులపై చర్యలు తీసుకుంటున్న సిద్దరామయ్య ప్రభుత్వం, తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి కె. గోవిందరాజ్‌ను పదవి నుంచి తొలగించగా, ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్‌ను బదిలీ చేసింది.బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం, ఇదివరకే గురువారం బెంగళూరు నగర పోలీసు కమిషనర్‌తో పాటు మరికొందరు కీలక పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. ఈ చర్యలు తీసుకున్న మరుసటి రోజే, శుక్రవారం మరో ఇద్దరు ఉన్నతాధికారులపై వేటు వేయడం గమనార్హం.ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు రాజకీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కె. గోవిందరాజ్‌ను తక్షణమే పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా, హేమంత్ నింబాల్కర్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి తప్పించి, బదిలీ చేసింది.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృథా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు."తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# రేవంత్, ఉత్తమ్.. చంద్రబాబుకు దాసోహం అయ్యారు: హరీష్ రావు

హైదరాబాద్, **జూన్6(జర్నలిస్ట్ వార్త):**




సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు.. ఎపి సిఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటుంటే.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా చంద్రబాబు ఇంటికి వెళ్ళి బజ్జీలు తిని వచ్చాడని.. అప్పటినుండి చంద్రబాబుకు ఎదురు చెప్పడం లేదని దుయ్యబట్టారు. కృష్ణా నది జలాల్లో మన వాటాలో ఉండే 65 టీఎంసిల నీళ్ళు వాడుకోకుండా.. ఆంధ్రాకు వదిలేస్తున్న చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని హరీష్ రావు మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డిని మించి పోతున్నాడని ఎద్దేవా చేశారు.హరీశ్ రావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి సీఎం అయ్యాడు. నేను ఆయనకంటే కంటే తక్కువ అబద్ధాలు ఆడాను.. అందుకే సీఎం కాలేదు అనుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నాడు. ఉత్తమ్ ని మీడియా వాళ్లు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి అడిగితే నేను ఇంక ప్రిపేర్ అయ్యి రాలేదు అంటున్నాడు. గతంలో కూడా అసెంబ్లీలో ఇలాగే ప్రిపేర్ అయ్యి రాలేదు అన్నాడు. నీటిపారాదుల శాఖ మంత్రిగా ఇంత అసమర్థతగా ఉంటారా?. కేబినెట్ మీటింగ్ లో బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదు?. చంద్రబాబు గోదావరి నీళ్లు అక్రమంగా తరలించుకపోతుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి ఆపే బాధ్యత మీకు లేదా?. రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.

# తగ్గనున్న రుణభారం

- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు

**ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్**

**జూన్6(జర్నలిస్ట్ వార్త):**
దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.

**ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం**

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

**గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం**

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్
ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత



బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
"భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల ను
## పరిశీలించిన కలెక్టర్ సత్య శారద




**చెన్నారావుపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సత్య శారదేవి శుక్రవారం సందర్శించారు.రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-నంబూరి**



**సత్తుపల్లి/జూన్6(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు బానోత్ విజయ్ అధ్యర్యంలో శుక్రవారం పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంబూరు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 11 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కార్యాకర్తల కు ప్రజల కు శుభాకాంక్షలు తెలియజేస్తూ మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలు ప్రజల్లోకి తీసికొని వెళ్ళాలని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచంనికి భారత సత్తా ఏంటో తెలిసిందన్నారు . భారత్ ఉగ్రవాదంపై పోరాడిన తీరును ప్రపంచమంతా కొనియాడిందన్నారు.అనంతరం జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూరపై ధన్యవాద తీర్మానాన్ని మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై పేద ప్రజల పక్షాన పోరాడాలని తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రేమతుల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు వంశీకిష్ణ కార్యదర్శి జోనబోయిన కార్తీక్, మెరిగు శేషగిరిరావు, బుచ్చిరెడ్డి విజయ్ రెడ్డి, బట్టి శివసాయి యాదవ్, వసంతరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి గూడుకల సహకారం అవుతుందంటే
## అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే

**- గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్**



**చెన్నారావుపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** పేదోడి గూడుకల సహకారం అవుతుందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల, ముగ్గులు పొసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటికూరి జయరాజ్ ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ పేదోడికి కూడు,గూడు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆధ్వర్యంలో పేదవాడికి సన్న బియ్యంతో పాటు, రేషన్ కార్డులో పేర్లు, కొత్త రేషన్ కార్డులు ఇవన్నీ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదలకు ఎంతగానో కావలసిన అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిందన్నారు, అంతేకాకుండా మున్ముందు పేదవాడికి అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వాళ్ళ కలలకు ఏ విధంగా అయితే దోహదం చేస్తుంద ని గెలిపించారో ఆ కళ సహకారం చేసే దిశగా పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ భవ్య మాజీ ఉప సర్పంచ్ ఆర్లయ్య, పంచాయతీ కార్యదర్శి మమత, థామస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్
## ట్రాన్స్ఫార్మర్ ను తొలగించండి

**-భయాందోళనలకు గురి అవుతున్న తండా వాసులు**

**-పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**-చేతికి అందేలా స్తంభం పై ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్**



**రాయపర్తి/జూన్6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఊకల్ గ్రామం లోని చెరువు ముందు తండాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను చేతికి అందెలా స్తంభం పై ఏర్పాటు చేయడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకంగా మారడంతో తండావాసులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇట్టి విషయమై విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని తండ వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ప్రమాదం జరిగితే తప్ప విద్యుత్ అధికారులు స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇలా ఉండడంతో తండలో ఉన్న చిన్న పిల్లలను ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకుంటూ భయంతో బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లాలి...

**కుసంపూడి రవీంద్ర**



**సత్తుపల్లి/రెజర్ల/జూన్6(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి రూరల్ మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల కార్యవర్గ సమావేశం మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసంపూడి రవీంద్ర పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశం లో అధికారం చేపట్టి 11 వసంతాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రజారంజితమైన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అంత్యోదయ సిద్ధాంతాన్ని అనుసరించి చిట్ట చివరి నిరుపేదకు కూడా అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి నిరుపేదకుటుంబానికి ఈ రోజు ఉజ్వల యోజన పతకం ద్వారా ఉచిత గ్యాస్ ఇవ్వటం జరిగిందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వంతం గా ఉత్పాదకతను పెంచుకోడం తో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా ఆపరేషన్ సింధూర్ కు ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టారు, అనంతరం మండల నాయకులు చీకటి వసంతరావు కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకడుతూ ఇందిరమ్మ ఇళ్లు వంటి పతకాల పై ప్రజల తరుపున పోరాడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ వీరంరాజు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్ర జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, రహమతుల్లా మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దేశి రెడ్డి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు చీకటి వసంతరావు,సుభాని, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను
## ప్రశంసించిన జిల్లా కలెక్టర్ సత్య శారద






**చెన్నారావుపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ సత్య శారద శు క్రవారంప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ రీజియన్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతిని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కల్లెపు హరిప్రియ, చిత్రలేఖన పోటీలో ప్రత్యేక బహుమతిని చిలపాక ద్రాక్షాయని గెలుచుకున్నారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలోవరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతులమీదుగా ప్రశంస పత్రం, మెమెంటో పొందారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్లశ్రీనివాస్, జిల్లా అటవీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను గైడ్ టీచర్లు గజవెల్లి సుందర్, కె. సంతోష్ కుమార్, రాగి శశిధర్, పిన్నింటి బాలాజీ రావు లను అభినందించారు.

## ఉద్యోగుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయ్యాలి

**-వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు**



**నర్సంపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయ్యాలని వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు పిలునిచ్చారు.శుక్రవారం వారు మాట్లాడుతూనర్సంపేట ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లో జరుగు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ, రాష్ట్ర మహాసభను విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు బీసీ ఉద్యోగులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలోనున్న అధిక సంఖ్యలో ఉన్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు దైనందిక ఉద్యోగ జీవితంలో, విధి నిర్వహణలో నిరంతరం ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. 78 ఏళ్ళ స్వాతంత్ర భారతదేశంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల స్థానం రోజు రోజుకు బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు. మహిళా, పురుష ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి దారి చూపాలన్నారు. ప్రతి నెల న్యాయబద్ధంగా ఆర్ఎం స్థాయి అధికారితో జరుగవలసిన జాయింట్ మీటింగ్ లో బీసీ ఉద్యోగుల వ్యక్తిగత, తదితర సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు. ప్రతి రెండు సంవత్సరాలకొక సారి జరిగే ఈ రాష్ట్ర స్థాయి మహాసభను ఈనెల జూన్ 24న, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమశాఖ మాత్యులు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించెదరు. ఆయనతో పాటు ప్రభుత్వ విప్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇలాయ్యా, ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం, భవిష్యత్తు కార్యచరణ కొరకై వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 9 డిపోలు వరంగల్ -1, వరంగల్ -2, హనుమకొండ, జనగాం, పరకాల, భూపాలపల్లి, తొర్రూర్, నర్సంపేట, మహబూబాబాద్ డిపోలకు చెందిన బీసీ ఉద్యోగులు డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్వైజర్లు, మెకానిక్ లు, మహిళా ఉద్యోగులు మరియు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా వేణు పిలుపునిచ్చారు.

## సమయపాలన ముఖ్యం



**తిరుమల,జూన్6(జర్నలిస్ట్ వార్త):** భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికలు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.

# రాయపర్తి ఎస్ఐగా రాజేందర్ బాధ్యతలు స్వీకరణ




రాయపర్తి/జూన్6(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల ఎస్ఐ గా శుక్రవారం ముత్యం రాజేందర్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు పని చేసిన ఎస్ఐ శ్రవణ్ కుమార్ విఆర్ కు బదిలీ కాగా సిసిఆర్ బీ లో విధులు నిర్వర్తిస్తున్న రాజేందర్ బదిలీపై వచ్చి రాయపర్తి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.నూతన ఎస్ఐ రాజేందర్ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**పర్వతగిరి/జూన్6(జర్నలిస్ట్ వార్త):** రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు.

భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం



తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూలై 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ స్వామి, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు

## కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లుకాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నాడు నర్సంపేట పట్టణానికి చెందిన, 01,04,14,15,17,18, వార్డుల్లో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గులు పోయించి కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని, పదేళ్లలో పరిపాలించిన బి ఆర్ ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు, అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, ప్రజా ప్రభుత్వంలో అర్హులకు



న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఉపాధ్యక్షుడు పంబి వంశీ పటేల్, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు తుమ్మల పెల్లి సందీప్, మాజీ కౌన్సిలర్లు ఓర్సు అంజలి అశోక్, ఎలకంటి విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ లో ప్రభంజనం సృష్టించిన సత్తుపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు



సత్తుపల్లి/జూన్6(జర్నలిస్ట్ వార్త): ఎన్.ఎం.ఎం.ఎస్ లో ఎంపిక కాబడిన సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల సత్తుపల్లి విద్యార్థినులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విద్యార్థినులను,వారి తల్లిదండ్రులను శుక్రవారం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఎన్ ఎం ఎం ఎస్ ఫైనల్ రిజల్ట్ లో 11 మంది సెలెక్ట్ అయి ఖమ్మం జిల్లా లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించిన విద్యా కుసుమాలు.1. కె.ధనవర్ష,2. ఎండీ. ఖాజా అఫ్రిన్,3. పఠాన్ మాలిహా తబ్సుమ్,4. కె. ఫ్రూటీ జస్విత,5. టీ. ఉమాశ్రీ,6. న్.త్రిశాలిని,7. కె. యోగితా సాయి లక్ష్మి 8. ఎండీ.సన,9. టీ. గగన గీతిక,10. పి.తనుశ్రీ11. కే. నవ్య శ్రీలక్ష్మి , పలువురు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యా ప్రముఖులు ఈ చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**వర్ధన్నపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా అందుతుందని విద్యార్థులు శ్రద్ధగా విద్యాను అభ్యసించి బంగారు భవిష్యతుకు బాటలు వేసుకోవాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలా బెట్రిస్లు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బాడిబాట కార్యక్ర మంలో భాగంగా వర్ధన్నపేట పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మట్లా డుతూ ప్రభుత్వం పాఠశాలలో కార్పోరేట్కు దిటుగా విద్యాను అందించడం జరుగుతుందని అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంలో



డిజిటల్ విద్యాను భోదించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పోరేట్ మోజులో పడి పిల్లల చదువుల కోసం లక్షల రూపాయాలు ఖర్చు చేసి అప్పుల పాలు కావొద్దని తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాలోనే చేర్పించి నాణ్యమైన విద్యాను పోందాలని కోరారు. మన వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలొ ఎక్కడ లేని విధంగా ఎన్సిసి ప్రోగ్రాం నడుస్తుందని పిల్లల జీవితానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభు త్వం పాఠశాలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యహ్నం నాణ్యమైన భోజనం, అందించడంతో పాటు పాఠశాల ఆవరణంలో కావల్సి న మౌళిక సదుపాయాలు, ఆటపాటలతో కూడిన విద్యాను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఏఐ టేక్నాలజీ పద్ధతిలో విద్యా భోదన చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే ఈ ఏడాది పైలేట్ ప్రజెక్టుగా 50కిపైగా విద్యార్థులున్న పాఠశాలలో 5 కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఏఐ పద్ధతిలో విద్యా భోదనకు చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాథమిక స్థాయిలోనే ఏఐ పద్దతిలోనే విద్యా భోదన చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి రమణ రావు, కుమారస్వామి, మనుజందర్ రెడ్డి, అశోక్, బరిగెల దేవయ్య, కళ్యాణి, సునీత, శాలని, ఎండి రహిం, తాళ్లపెల్లి శ్రీనివాస్, గయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్

**కల్లూరు/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు ఏఎంసి చైర్మన్ పంపిణీ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆదేశానుసారం మండల పరిధి ఎర్రబంజర గ్రామంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల




నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరలేదని, ఇండ్ల కోసం అందరూ ఎదురు చూశారని అలాంటిది ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సొంత ఇంటి కల నెరవేరుతుందని, అందుకు మన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ కు మనమంతా రుణపడి ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే కి కానుక ఇవ్వాలని కోరారు. మంజూరి పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టి, త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారుల ఆదేశాలతో ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,స్థానిక పెద్దలు రామారావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జమాలే బహార్ దర్గా ఉర్సు ఉత్సవాలు

నర్సంపేట/జూన్6(జర్నలిస్ట్ వార్త): ఘనంగా జమాలే బహార్ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులుమహమ్మద్ అహ్మద్, ఖలీల్,రషీద్ లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో మల్లంపల్లి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద గల హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా దర్గా ఉర్సు ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. (శనివారం) రోజున గంధము నిర్వహించబడును. జామే మజీద్ నర్సంపేట నుండి సందల్ గంధము ఊరేగింపు సాయంత్రం 7:00 గంటలకి ప్రారంభం అవుతుంది. నర్సంపేట పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 11:00 గంటలకి దర్గా ప్రాంగణం చేరుతుంది. సలాం, ఫాతిహా, దువా, కార్యక్రమాలు నిర్వహించి గంధపు కార్యక్రమాన్ని ముగిస్తారు. జూన్ 8వ తేదీన



ఆదివారం రోజున ఉర్సు కార్యక్రమం నిర్వహించబడును.ఉర్సులో భాగంగా దర్గా ప్రాంగణం వద్ద రాత్రి 8:00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. రాత్రి 8: 30 నిమిషాలకు బయాన్ కార్యక్రమం నిర్వహించబడును. రాత్రి 9:00 గంటలకు ఖవ్వాలి ప్రోగ్రాం నిర్వహించబడును. జామే మజీద్ నర్సంపేట నుండి ఖందిల్ ఊరేగింపు రాత్రి 9:00 గంటలకు ప్రారంభమై పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 12:00 గంటలకి దర్గా ప్రాంగణం చేరును. తర్వాత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని దువా, ఫాతిహా (పూజా) కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ ఉర్సు కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దర్గా కమిటీ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజ్జు, రబ్బానీ, వజీర్, యాకూబ్, జలీల్ అఖిల్, జాహెద్,తాజ్, సోను, ఇమ్రాన్,పాషా, రియాజ్, ఖాదర్, బుడెన్, అన్వర్, సలీం, గౌస్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రుద్రాక్షపల్లి గ్రామం లో బడిబాట కార్యక్రమం ప్రారంభించిన ఎంఎల్ఏ రాగమయి దయానంద్

**సత్తుపల్లి/జూన్6(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థిని, విద్యార్థుల కు పాఠశాల లు తెరవక ముందే పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు అందించే ఏకైక ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని ఎంఎల్ఏ రాగమయి దయానంద్ తెలిపారు..



గ్రామాల్లో, పట్టణాల్లో పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలి అని, తెలుగు, ఇంగ్లీష్ మీడియం చదువు అందుబాటులో వున్నాయి అని, చక్కని ఉపాధ్యాయులు పాఠాలు నేర్పుతున్నారు అని ఎంఎల్ఏ తెలిపారు.ఈ నాటి మన చక్కని చదువే రేపటి మన బంగారు భవిష్యత్ అని పిల్లలకు, తల్లీ తండ్రులకు తెలియజేసిన ఎంఎల్ఏ రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఆఫీసర్ పవన్, రుద్రాక్షపల్లి మరియు కొమ్ముగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు,సెక్రటరీ, ప్రభుత్వ అధికారులు, రుద్రాక్షపల్లి పంచాయతీ ఇందిరమ్మ కమిటీ,సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బీరప్ప గుడి భూమి పూజ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ధర్మసాగర్/జూన్6(జర్నలిస్ట్ వార్త): ధర్మసాగర్ మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి, కడియం శ్రీహరి గముఖ్య అతిథిగా విచ్చేసి బీరప్ప గుడి భూమి పూజలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచరణల మధ్య దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చెసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి సంతోష్ కుమార్



పర్వతగిరి/జూన్6(జర్నలిస్ట్ వార్త):
బిజెపి పర్వతగిరి మండల యువ మోర్చా అధ్యక్షుడిగా అన్నారం గ్రామానికి చెందిన గొల్లపెల్లి సంతోష్ కుమార్ మూడోసారి ఎన్నికయ్యారు. వరుసగా మూడవసారి బాధ్యతలు నిర్వర్తించడం పార్టీ పట్ల ఆయన నాయకత్వం, అంకితభావానికి నిదర్శనంగా పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఆయన వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్, రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మండల ఇంచార్జి జలగం రంజిత్, మండల అధ్యక్షుడు చిమల భిక్షపతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు

## -జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**వేలేరు/జూన్6(జర్నలిస్ట్ వార్త):** భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలో తహసిల్దార్ హెచ్ కోమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూభారతి సదస్సులో పాల్గొని మాట్లాడారు ఈకార్యక్ర మంలోభాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటివరకు నిర్వహించిన భూభారతి సదస్సులలో రైతుల నుండి దాదాపుగా 350 దరకాస్థులను స్వీకరించడం జరిగిందని తెలుపుతూ భూభారతి కార్యక్రమంలో సాదా బైనామా 02..06..2014 సంవత్సరం కన్నా ముందు పేపరు ఉన్నవారు ఏరియా కరెక్షన్, అసైన్మెంట్,పిఓపి,వీరాసత్ లాంటి దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించడం జరుగుతున్నది కనుక అర్హులైనవారు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించే భూభారతి కార్యక్రమాలలో ధరకాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి వేణుగోపాల్,సీనియర్ సహాయకులు హేమనాయక్, మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాండవుల సురేందర్,మండల సర్వేయర్ కవిత,జూనియర్ అసిస్టెంట్ పద్మ,రికార్డు అసిస్టెంట్ రోహన్,రవీందర్,రమేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

## -మండల తహశీల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి/జూన్6(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వ పాఠశాలలలో గుణాత్మక విద్య లభిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో బడిబాట పాంప్లెంట్, బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ
ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యా ప్రమాణాల తో కూడిన విద్యను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేటువంటి సందర్భంలో అందరూ తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల లో 500 పైకి మార్కులు సాధించినటువంటి విద్యార్థులను,జిల్లా పరిషత్ పాఠశాలల యాజమాన్యంలో జిల్లాలోని అత్యధిక మార్కులు 562 సాధించి మొదటి స్థానంలో నిలిచిన మత్రి రక్షిత ను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ జయశంకర్ బడిబాట ప్రోగ్రాంకు అందరూ ఉపాధ్యాయులు హాజరై ప్రతిరోజు వారికి కేటాయించినటువంటి ఏరియాలకు వెళ్లి తల్లిదండ్రులతో సంప్రదించి ప్రభుత్వ పాఠశాల పథకాల గురించి వివరించి పిల్లల నమోదు శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మి,తుమ్మ రమేష్ రెడ్డి,సుభాష్,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శర్మ , ఉప్పలయ్య, ఎం రోజా రాణి, ప్రవీణ్ రెడ్డి , ఎన్ రాధా కె శ్రీనివాస్, ఆర్ సురేందర్, స్వామి, నరసింహులు సంధ్యారాణి, ప్రభాకర్ , దేవేందర్ ,సిఆర్పి రమేష్, ఉమా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది

### ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి.

### అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**ధర్మసాగర్/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహసీల్దార్, సదానందం ఎంపిడివో, అనిల్ కుమార్ అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం కావాలి.

### స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యాంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి.

### పదవులు అడ్డంపెట్టుకొని అవినీతికి పాల్పడితే పదవీ ఉండదు. స్టేషన్ ఘన్ పూర్ ఎం ఎల్ ఎ కడియం శ్రీహరి

**వేలేరు/జూన్6(జర్నలిస్ట్ వార్త):** త్వరలో జరుగ బోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యాంగా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని స్టేషన్ ఘన్ పూర్ ఎం ఎల్ ఎ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిదులుగా పార్టీ పరిశీలకుడు వినయ్ రెడ్డి, కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు. మన ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉండాలని, మన సంకల్పానికి ఏదీ అడ్డు కాకూడదని వెల్లడించారు. ఎంత కలుపుకుపోవాలని చూసినా ఇంకా కొంత అభిప్రాయ బేధాలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజకవర్గంలో మన బలం పెరిగిందని, చిన్న చిన్న కారణాలతో బలహీనం చేసుకోవద్దని కోరారు. మనలో మనకే తాగదాలు వద్దని అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని పాత, కొత్త అనే





విషయాన్నీ మర్చిపోవాలని సూచించారు. నాకు, పార్టీకి కావాల్సింది సమర్థవంతమైన నాయకత్వమని స్పష్టం చేశారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు పని చేసే వారు కావాలని తెలిపారు. నియోజకవర్గంలో భిన్న నాయకత్వాలకు చోటు లేదని, అలాంటి అవసరం కూడా లేదని పేర్కొన్నారు. పార్టీ పరిశీలకుల నిర్ణయం మేరకే పదవులు ఉంటాయని, ఎవరి సామర్థ్యాన్ని బట్టి వారికీ అవకాశాలు వస్తాయని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ పార్టీ పరిశీలకులకు సహకరించాలని కోరారు. అందరిని కలుపుకొని సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసే వారిని గ్రామ, మండల స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నిజాయితీగా పని చేసే వాళ్ళు మాత్రమే ముందుకు రావాలని తెలిపారు. మనందరం కలిసి నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పార్టీని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది.**

**ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి.**

**ఎవరికీ కూడా రూపాయి లంచం ఇవ్వొద్దు.**

**నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షల రూపాయలు జమ అవుతాయి.**

**స్టేషన్ ఘన్ పూర్ ఎం ఎల్ ఎ కడియం శ్రీహరి**



**వేలేరు/జూన్6(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ వేలేరు, మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే వేలేరు మండలానికి 221 ఇండ్లు మంజూరు కాగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్నాని అన్నారు. ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవ్వరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి హౌజింగ్ డి ఇ సిద్దార్థ నాయక్ ఎంఆర్ఓ కోమి, ఎంపీడీఓ లక్ష్మీ ప్రసన్న, స్థానిక మాజీప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

### రూ.62.6 లక్షల విలువ గల నకిలీ మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు పట్టివేత

### వివరాలు వెల్లడిం చిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ/జూన్6 (జర్నలిస్ట్ వార్త):**అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు.ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో జయదీప్ గౌతమ్, వయసు 33, మేడ్చల్ మల్కాజిగిరి, ముద్దంగుల ఆదిత్య ,వయసు 32, మోహిదీపట్నం హైదరాబాద్, మాచబోయిన తిరుపతి, వయసు 35, నాగారం గ్రామం పరకాల మండలం. అన్నం కుమారస్వామి ఇవయసు 42, పాపయ్యపల్లి చెల్పూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం..బెరి రెడ్డి మర్రి రెడ్డి, వయస్సు 42, ఎల్కతుర్తి హవేలీ,గీసుగొండ మండలం,వరంగల్ జిల్లా, .తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి, వయస్సు 37, సంగారెడ్డి జిల్లా, .తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్, వయస్సు 36, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు. మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్ లు సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్,సార్లరాజు,రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,వ్యవసాయాధికారులు పాల్గొన్నారు

# చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగించాలి

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**హనుమకొండ/జూన్6 (జర్నలిస్ట్ వార్త):** దేశ స్వాతంత్ర పోరాటంలో రాజకీయాలకు ఆదర్శంగా.. క్రమశిక్షణగా సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పరితపించిన వేగుచుక్కలాగా నిలిచిన చంద్ర రాజేశ్వరరావు గారి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 111 వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూచంద్ర రాజేశ్వరరావు భారత రాజకీయాలలో, ఆనాటి స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణలో నైజాం నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడారని, సమ సమాజ స్థాపన కోసం, భూస్వాముల నుండి భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన చరిత్ర రాజేశ్వరరావుదని అన్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా..రాజేశ్వర్ రావు కొనసాగి కులమాతాలకతీతంగా మతోన్మాదులకు వ్యతిరేకంగా, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈశాన్య రాష్ట్రాల నుండి పశ్చిమ రాష్ట్రాల వరకు ప్రజలకు చైతన్యం చేస్తూ శాంతి కోసం కృషి చేసిన మహనీయుడు అన్నారు. భూస్వాముల వద్ద లక్షలాది ఎకరాలను కమ్యూనిస్టు పార్టీ పేదలకు పంచి, భూసంస్కరణ అమలు చేయాలని నినదించారన్నారు. భారత రాజకీయాల్లో తాను చనిపోయే వరకు క్రమశిక్షణగా ఆదర్శవాదిగా, ముక్కుసూటిగా మాట్లాడే తత్వం,కార్మికుల కర్షకుల పేద ప్రజల అభ్యున్నత కోసం సంక్షేమం కోసం విద్యా వైద్యం నిలువ నీడ. ఉపాధి కోసం ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ సారథ్యం వహించిందని, రాజేశ్వరరావు ఆదర్శాలను వారి క్రమశిక్షణను పాటిస్తూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడడం కోసం కృషి చేయాలని అన్నారు.వ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలను చైతన్యం చేసే దిశగా రాజేశ్వరరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏదునూరి వెంకటరాజం, నాయకులు యేశ బోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, కొట్టే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం**

**-ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు ఇస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే, అధికారి కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి/జూన్6(జర్నలిస్ట్ వార్త):** అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాంమని, ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు ఇస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా మని వర్ధన్నపేట ఎమ్మెల్యే, అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారంపర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా



నాయకుడు రేవంత్ రెడ్డి గారిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్ నాయక్, అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

### -మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్



**పర్వతగిరి/జూన్6(జర్నలిస్ట్ వార్త):** స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్ అన్నారు. శుక్రవారం రతీయ జనతాపార్టీ పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో చేసినటువంటి అభివృద్ధి నీ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరురీ రమేష్ వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండల నాయకులకు దిశా నిర్దేశంచేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారతీయ జనతా పార్టీ క్యాంప్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మొక్కను నాటరు.ఈ కార్య క్రమలో బిజెపి పర్వతగిరి మండల అధ్యక్షులు చీమల బిక్షపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, జాటోతు రవి మండల ఉపాధ్యక్షులు తొర్రి లక్ష్మణ్ పాయలీ యాక్కయ్య బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బాదావత్ మారుతి నాయక్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోన సంపత్,కిషన్ మోర్చా అధ్యక్షులు చీమల చంద్రయ్య, సీనియర్ నాయకులు గుడెల్లి ప్రభాకర్, భోగ సుధాకర్, తాటికాల నరసయ్య,బోట్ల మధు, నవీన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడుకి నివాళులర్పించిన డాక్టర్ అంబేద్కర్ సాధన కమిటీ నాయకులు



**తల్లాడ/జూన్6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం పినపాక గ్రామంలో స్వర్గీయులైన ఉద్యమకారుడు మోదుగ ఆశీర్వాదం చిత్రపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధన కమిటీ నాయకులు కుటుంబ సభ్యులకు పగడా సానుభూతి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రావుల గోపై గౌడ్, నారపోగు ప్రసాద్ , మేడి బసవయ్య, బోనాసి శ్రీనివాసరావు, అద్దంకి ప్రసాదు, సంఘసాని శీను, పూర్ణకంత రామారావు, ఓర్సు శీను, పూర్ణ కంటి నాగేశ్వరరావు, రేగళ్ల శ్రీనివాసరావు ,ఉద్యమకారుడికి ఘన నివాళు లర్పించారు.

# ట్రైనింగ్ ఎస్సై వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



తల్లాడ/జూన్6(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా ఖమ్మం సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకటకృష్ణ ను నియమిస్తూ ఖమ్మం సిపి సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ, ట్రైనింగ్ ఎస్సై వెంకటేష్ లను శుక్రవారం తల్లాడ మండల జర్నలిస్టులు కలిసి వారి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ న్యూస్ ఛానల్ అధినేత విస్సనపల్లి శ్రీనివాసరావు , ఖమ్మం జిల్లా బ్యూరో జర్నలిస్ట్ వార్త విలేకర్ నారపోగు ప్రసాద్, ప్రజా దర్బార్ విలేకర్ గొడ్ల నరసింహారావు, మనమే సాక్ష్యం పత్రిక విలేకర్ ప్రేమ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# రైతుల భూ సమస్యను పరిష్కరించుకోవాలి

### -అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి




**రాయపర్తి/జూన్6(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి తో రైతులు తమ భూమి సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.శుక్రవారం మండలంలోని ఊకల్, గట్టికల్ గ్రామాలలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏం శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు